ప్రకాశం జిల్లా తేది:12.08.2025

గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

క్రైమ్ నెంబర్: *Cr.No 142/2025 U/S 8 (c) r/w 20 (b) (ii) (B) of NDPS Act of* పాదిలి *PS*

నేరం జరిగిన తేది, ప్రదేశం: తేదీ.12.08.2025 న ST కాలని, చిన్న చెరువు, పొదిలి గ్రామంలోని కలికి. సాయి కుమార్ రెడ్డి ఇంటి వద్ద.

పొదిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ముద్దాయిలను పొదిలి పోలీసులు వారు అరెస్ట్ చేయగా ప్రకాశం ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ AR దామోదర్, IPS., గారి ఆదేశాల మేరకు పొదిలి PS నందు DSP B.లక్ష్మి నారాయణ గారు ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలను వెల్లడించారు.

ముద్దాయి వివరాలు:

1) కలికి సాయి కుమార్ రెడ్డి S/o శ్రీనివాసులు రెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, N/o శాంతి నగర్, కావలి టౌన్, నెల్లూరు జిల్లా. R/o ST కాలనీ, చిన్నచెరువు, పొదిలి టౌన్.

2. బిక్రమ్ కుమార్ S/o అర్జున్ సింగ్, వయస్సు 30 సంవత్సరాలు, N/o పన్సల్లా, భైర్వార్ పోస్ట్, బెగుసరాయ్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

3. సుజీత్ కుమార్ S/o రాంలాల్ రాయ్, వయస్సు 23 సంవత్సరాలు, N/o జిత్వార్‌పూర్ కుర్న్‌ప్రో గ్రామం, సమస్తిపూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

4. పవన్ కుమార్ S/o శివ మహదేవ్ రాయ్, వయస్సు 28 సంవత్సరాలు, N/o చిరయాటోక్ గ్రామం, బచ్వారా పోస్ట్, బెగుసరాయ్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

5. దీపు కుమార్ S/o చంద్ర భూషణ్ ప్రసాద్ సింగ్, వయస్సు 31 సంవత్సరాలు, n/o సమర్థ గ్రామం & పోస్ట్, సమస్తిపూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

6. కోల బాబు రావు @ చినబాబు S/o దారయ్య, వయస్సు 43 సంవత్సరాలు, N/o తాటిచర్ల మోటు గ్రామం,కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

స్వాదీనం చేసుకున్న సొత్తు:

*1) 2.445 KG Weight of Ganja From Kaliki Sai Kumar Reddy*

*2) 1.212 KG Weight of Ganja From Bikram Kumar*

*3) 1.150 KG Weight of Ganja From Sujeet Kumar*

*4) 1.097 KG Weight of Ganja From Pavan Kumar*

*5) 1.102 KG Weight of Ganja From Deepu Kumar*

*6) 1.007 KG Weight of Ganja From Kola Babu Rao @ Chinababu*

మొత్తం సుమారు 8.065 KG ల గంజాయి సుమారు Rs 96,000/- విలువ కలది.

ముద్దాయిలు నేరపూరిత మరియు నేరం చేసిన విధానము:ఈ కేసులో A3 ముద్దాయి సుజిత్ కుమార్ బిహార్ రాష్ట్రానికి చెందినవాడు. అతను పోతవరం గ్రామానికి చెందిన కోటి అనే వ్యక్తి యొక్క ఆవుల షెడ్ వద్ద పని చేస్తున్న సమయంలో, A1 ముద్దాయి సాయి కుమార్ రెడ్డి పరిచయం అయ్యాడు. సాయి కుమార్ రెడ్డికి గంజాయి ఎక్కువ మొత్తంలో కావాలని సుజిత్ కుమార్‌ను కోరగా, సుజిత్ కుమార్ తన ప్రక్క గ్రామానికి చెందిన బిక్రం కుమార్‌కు ఫోన్

చేసి గంజాయి తెప్పించి సాయి కుమార్‌కు అందజేశాడు. తరువాత, సాయి కుమార్ రెడ్డి కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామానికి చెందిన కోలా బాబురావుకు గంజాయిని పొదిలి మరియు చుట్టూ ఉన్న గ్రామాల్లో సుమారు ఒక సంవత్సరం నుండి అమ్ముతున్నట్లు, ఈ క్రమంలో, ఈ వారంలో సెలవుదినాలు మరియు ఇతర శుభకార్యక్రమాలు ఉన్నందున, అధిక మొత్తంలో గంజాయి అవసరమై సుజిత్‌ను మళ్ళీ అడిగాడు. దాంతో, సుజిత్ కుమార్ మళ్లీ బిక్రం కుమార్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా, బిక్రం కుమార్ “ఈ రోజు తీసుకువస్తాను” అని చెప్పాడు. ఈ క్రమంలో, కోలా బాబురావు పొదిలి గ్రామానికి వచ్చి సాయి కుమార్ వద్దకు చేరి, ఒక కిలో గంజాయి తీసుకుని, ఇంకా కావాలని చెప్పగా, బిక్రం కుమార్ కోసం ఇద్దరూ వేచి ఉన్నారు. ఇంతలో, బిక్రం కుమార్ ఒడిశా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి కొనుగోలు చేసి, బిక్రం కుమార్ ఒక్కడే తీసుకురాలేక తన స్నేహితులు *A3*, *A4*, *A5* ముద్దాయిలు సుజిత్ కుమార్, దీపు కుమార్, పవన్ కుమార్‌లను వెంటపెట్టుకుని తేది: *12.08.2025*న పొదిలి గ్రామంలోని *ST* కాలనీ, చిన్న చెరువు ప్రాంతంలో ఉన్న *A1* ముద్దాయి సాయి కుమార్ రెడ్డి ఇంటి వద్దకు వచ్చాడు. ఈ సమయంలో పొదిలి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, పొదిలి *CI*, *SI* గారులు, మండల డిప్యూటీ తహసీల్దార్ షేక్ శాజిదా గారు మరియు *VRO* గార్లు కలిసి పై ప్రదేశానికి వెళ్లి, పై ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకుని, తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును నమోదు చేశారు.

**అభినందన:** ఈ కేసులో అత్యంత ప్రతిభ కనపరిచిన దర్శి *DSP B*. లక్ష్మి నారాయణ, పొదిలి సర్కిల్ *CI*, *T* వెంకటేశ్వర్లు, పొదిలి *SI*, *V* వేమన, *SB* హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ గౌతం, శివారెడ్డి మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.





